



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 14 ఫిబ్రవరి 2026 - పేజీలు 8


## కోటప్పకొండ త్రికోటేశ్వరుని తిరునాళ్ల ఏర్పాట్లు కు

# రంగం సిద్ధం

- జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలోని కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి మహాశివరాత్రి తిరునాళ్లకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈసారి గత ఏడాదితో పోలిస్తే 30 శాతం అధికంగా సదుపాయాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. నరసరావుపేట స్థానిక కలెక్టర్ కార్యాలయం లో శుక్రవారం మీడియా సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోటప్పకొండ త్రికోటేశ్వ రుని దర్శించుకోవడానికి కనీసం 1.5 లక్షల మంది భక్తులు ప్రత్యక్షంగా హాజరవుతారని అంచనా వేస్తున్నారు. వివరాలు 5లో...

## మంగళగిరిలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి పట్టణంలోని ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలు నిరుద్యోగులకు వరంలా మారాయని కూటమి నాయకులు పేర్కొన్నారు. వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాల కల్పనకై మెగా జాబ్ మేళాను వీటిజేఎం, ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించారు. పదో తరగతి నుంచి ఇంటర్, డిప్లమా, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, బీఈ, బీటెక్, ఎంటెక్, బీఏ, బీఎస్సీ, బీకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. 15 కంపెనీల్లో ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వాటి ఆధారంగా కంపెనీల్లో రూ.10 వేల మొదలుకొని రూ.50 వేల వరకూ జీతం లభించే ఉద్యోగాలకు 344 మందిని ఎంపిక చేసి నియామాక ఉత్తర్వులను కూటమి నాయకుల చేతుల మీదుగా అందజేశారు. నియామక పత్రాలు పొందిన ఉద్యోగస్తులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

- 15 కంపెనీల ప్రతినిధులు హాజరు
- 344 మంది ఉద్యోగాలకు ఎంపిక
- ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేసిన టీడీపీ నేతలు
- నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపిన యువతీ, యువకులు

ఈ సందర్భంగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీ కె. సంజీవరావు గారు మాట్లాడుతూ, 15 కంపెనీల ద్వారా సుమారు 344 ఉద్యోగావకాశాలు కల్పించడమైనదని, యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మంచి భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వీటిజేఎం&ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల డా. గోదావర్తి నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ మంగళగిరిలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో యువతి యువకులు తమ నైపుణ్యాల ద్వారా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

3 లో

## ప్రారంభానికి సిద్ధమైన సమృద్ధి కేంద్రం - కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా చెబ్రోలు మండలంలోని నారా కొడూరులో పైలట్ ప్రాజెక్ట్ కింద నిర్మించిన సమృద్ధ్ గ్రామ్ ఫిజిటల్ సర్వీసెస్ సెంటర్ (సమృద్ధి కేంద్రం) ప్రారంభానికి సిద్ధమైంది. దేశవ్యాప్తంగా మూడు ప్రాజెక్టుల్లో ఇది ఒకటి కాగా, మిగిలినవి మధ్యప్రదేశ్‌లోని ఆరి, ఉమ్రీ గ్రామాల్లో, ఉత్తరప్రదేశ్‌లోని చౌరవాలాలో మంజూరయ్యాయి. భారత్‌నెట్ మౌలిక సదుపాయాలను వినియోగిస్తూ గ్రామీణ భారతాన్ని భౌతిక, డిజిటల్ సేవల సమన్వయంతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ ఈ సమృద్ధ్ గ్రామ్ ఫిజిటల్ సర్వీసెస్ పైలట్ ప్రాజెక్ట్‌ను అమలు చేయాలని యోచిస్తోంది. భౌతిక, డిజిటల్ సేవల సమ్మిళిత మోడల్‌గా సమృద్ధ్ గ్రామ్ ఫిజిటల్ సర్వీసెస్ పైలట్ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. గ్రామీణ ప్రజలను సాధికారులుగా మార్చేందుకు భౌతిక సేవలతో పాటు బలమైన డిజిటల్ మౌలిక వివరాలు 5లో...

## విద్యార్థులతో మాట్లాడి... మధ్యాహ్నం భోజనం కలిసి చేసిన కలెక్టర్

5 లో

## ఆర్.వి.ఆర్, జె.సికి జాతీయ స్థాయిలో "ఏ ఏ" రేటింగ్




**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్.పి.టి.ఈ.ఎల్ పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు కనబరిచిన విశేష ప్రతిభకు 13 వ సారి కళాశాలకు జాతీయ స్థాయిలో " ఏ ఏ " రేటింగ్ వివరాలు 3లో...


శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము

పెదకాకాని, గుంటూరు జిల్లా.

ఫోన్ : 0863-2556184, 9182371954



మహాశివరాత్రి

కళ్యాణ బ్రహ్మోత్సవముల ఆహ్వానము

తేది. 12-02-2026 నుండి 19-02-2026 వరకు "మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు" నిర్వహించబడును

తేది. 15-02-2026 మహాశివరాత్రి పర్వదినమున రాత్రి 2:00 గం॥ల నుండి శ్రీ స్వామి వారి అమ్మవారి కళ్యాణ మహోత్సవము

తేది. 17-02-2026 సాయంత్రం 6:00 గం॥ల నుండి శ్రీ స్వామి వారి అమ్మవారి రథోత్సవము

తేది. 18-02-2026 సాయంత్రం 6:00 గం॥ల నుండి శ్రీ స్వామి వారి అమ్మవారి తెప్పోత్సవము నిర్వహించబడును.

ముఖ్య అతిథి

శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారు

పొన్నూరు శాసన సభ్యులు

స్వామి వారి సేవలో

కోసూరు పూర్ణ చంద్రరావు

ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు పాలక మండలి సభ్యులు

జి.వి.డి.ఎన్. లీలాకుమార్,

ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

Kalpana Graphics, GNT @9849596585

# మలేరియా నివేదికల పరిశీలన



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి గంగానమ్మపేట, పద్మశాలిపేట పట్టణ ఆరోగ్యకేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల సంవత్సర నివేదికలను పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు అందించారు. పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి, డాక్టర్ దివి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమాకాంత్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఇంటింటి తిరుగుతూ కీటక జనిత వ్యాధులపై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని, దోమలవలన వచ్చే వ్యాధులపై మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, మెదడువాపు వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించాలని యుఎల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి కోరారు. కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ దీపాల శ్రీనివాసరావు, హెల్త్ విజిటర్స్, హెల్త్అసిస్టెంట్స్ , ఏఎన్ఎం , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి ఊరేగింపు




**గురజాల మేజర్ న్యూస్** :పట్టణంలో పల్లెగుంత రోడ్డులో కొలువై ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయము నందు శుక్రవారం సందర్భంగ భక్తులు మేళ తాళాలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పించుకున్నారు, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు, ఈ సందర్భంగా ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే అమ్మవారిని ప్రతి శుక్రవారం ఆదివారము శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాములను భక్తులు అధిక సంఖ్యలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మాచవరం ఎడ్ల బల ప్రదర్శనకు ఎమ్మెల్యే 1లక్ష విరాళం



**మాచవరం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, మాచవరం మండలం, మాచవరం గ్రామం నందు శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వార్ల 21వ కళ్యాణమహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు ఎడ్ల బల ప్రదర్శన నిర్వహణ కమిటీ సభ్యులకు రూ. 1,00,000/- (లక్ష రూపాయలు) విరాళాన్ని అందజేయటం జరిగింది.

## ఎమ్మెల్యే యరపతినేని చొరవతో పిన్నెల్లిలో సి సి రోడ్లు నిర్మాణం



**మాచవరం మేజర్ న్యూస్** : మండలంలోని పిన్నెల్లి గ్రామంలో సుమారు 20 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులతో సి సి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక నాయకులు షేక్ దస్తగిరి, యరవె ద రామిరెడ్డి, మాజీ సర్పంచ్ చింతపల్లి జానీ భాష, తెలిపారు. పిన్నెల్లి అభివృద్ధి ప్రదాత గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే య రపతినేని శ్రీనివాస రావు అని వారు పేర్కొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్



**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పట్టణ టీడీపీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్ పేర్కొన్నారు. శుక్రవారం తెనాలి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుండి పలు అర్జీలు స్వీకరించి వాటిని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా ఖుద్దూస్ మాట్లాడుతూ అర్జీలలో గత వైసీపీ పాలనలో అందించిన జగనన్న కాలనీ భూమి ఎక్కడ ఉందో చెప్పకుండా తమకు పత్రాలు మాత్రం ఇచ్చారని కొందరు, తదుపరి వారి భూమి 22 యాక్ట్ కింద ఉందని న్యాయం చేయమని ఒకరు, పెన్షన్ల కోసం,రేషన్ కార్డులు, ఎన్టీఆర్ వైద్య సేవ కార్డుల కోసం మరికొందరు అర్జీలు సమర్పించారని చెప్పారు. కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, కౌన్సిలర్ బోయపాటి అరుణ, వసంతం అశోక వర్ధన, ఫణిదపు దుర్గ, మల్లవరపు విజయ్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, మీసాల మహేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మెడికల్ మాఫియాను అరికట్టాలి

### - సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య



**మంగళగిరి, మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న బోగస్ నాణ్యతలేని మందుల విక్రయాలపై కట్టడి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు.శుక్రవారం మంగళగిరి నగరం లోని సీపీఐ కార్యాలయంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ మార్కెట్లో నకిలీ, ఔషధాలు విచ్చలవిడిగా చెలామణి అవుతున్నాయని, ఇది ప్రజల ఆరోగ్య పై తీవ్రమైన ముప్పుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్య హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. వైద్య రంగంలో కార్పొరేట్ ధోరణులు, అధిక లాభాల ఆశతో ప్రజలను ఆర్థికంగా, శారీరకంగా దోచుకుంటున్న పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించడం, డ్రగ్ కంట్రోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, కార్పొరేట్ ఆసుపత్రులపై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయడం, ల్యాబ్ పరీక్షల ధరలను నియంత్రించడం వంటి డిమాండ్లు వెల్లడించారు.ప్రజల ఆరోగ్యం వ్యాపార వస్తువుగా మారకూడదని, జీవించే హక్కును కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రభాకర్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నాలుగవ వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, పేరుబోయిన ముక్కంటి, బాపనపల్లి వెంకటేశ్వరరావు, పిడికిటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో ఘనంగా సీసీ రోడ్ల ప్రారంభోత్సవం



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణంలోని 9వ వార్డు, వినాయకుని గుట్టలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషితో సాకారమైందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ సీసీ రోడ్ల నిర్మాణం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని వారు తెలిపారు. రోడ్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు కొమెర దుర్గారావు, యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య, మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, జనసేన నాయకులు కొమర లాలాకృష్ణ, టిడిపి కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "ఇది మంచి ప్రభుత్వం -- అభివృద్ధే లక్ష్యం, ప్రజలే ప్రాధాన్యం" అని పేర్కొన్నారు. మాచర్ల అభివృద్ధి బాటలో ఇది మరో కీలక అడుగుగా నిలుస్తుందని తెలిపారు. స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాల్వల్లో వ్యర్థాలు వేయవద్దు- కమీషనర్ అప్పలనాయుడు



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 14 వ వార్డు లోని పంట కాలువ,12 వ వార్డు లోని రాజుల కాలనీ, రైస్ కాలనీ తదితర ప్రాంతాల్లో మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తో కలసి పర్యటించారు. సిబ్బంది కి పలు సూచనలు చేశారు. కాలువ లో ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించాలని కాలువలో చెత్త పడకుండా చూడాలని సిబ్బంది ని ఆదేశించారు. రోడ్లు, కాలువలపై ఉన్న ఆక్రమణలు తొలగింపజేశారు. కాలువలలో వున్న సిల్ట్ ను తీయించారు. తీసిన సిల్ట్ పోగులను వెంటనే తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న మంచి నీటి సరఫరా పై సిబ్బందిని ఆరా తీసి, నీటి యొక్క నాణ్యతను పరీక్షించారు. కాలువల పైన, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించారు. దోమల నివారణకు కోసం చేసే యాంటీ లార్వా స్ప్రేయింగ్ విధానాన్ని పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో కొన్ని చోట్ల కాలువల మరమ్మత్తుల కొరకు అంచనాలు సిద్ధం చేయాలని శానిటరీ సెక్రటరీ లను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది తమకు అప్పగించిన సర్వే లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ సాగరయ్య, ఇంచార్జి ఏఈ జానీ భాష, సచివాలయ విభాగాల కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్, జె.సికి జాతీయ స్థాయిలో "ఏ ఏ" రేటింగ్



**మొదటి పేజీ తరువాయి**

70 స్టార్ అవార్డులు పొందటంతో పాటుగా దేశంలోని అన్ని లోకల్ చాప్టర్స్ లో తమ కళాశాల అగ్ర స్థానంలో నిలవడం గర్వకారణం అని ఆర్.వి.ఆర్, జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా॥ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా॥ జగదీష్ కె. మద్దినేని ప్రకటన ద్వారా తమ హర్షం వ్యక్తం చేసారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపులో భాగంగా, కళాశాల విద్యార్థులు 240 గోల్డ్, 530 సిల్వర్, 948 ఎలైట్, గ్రేడ్‌లను సాధించడంతో పాటు 112 మంది టాపర్ సర్టిఫికెట్లు పొందారు.

ఇటీవల ఐఐటీ మద్రాస్ లో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు ఈ అవార్డులను స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు కళాశాల యాజమాన్యం, కళాశాల సిబ్బంది తమ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. యెన్.పి.టి.ఈ.ఎల్ కోర్సులు ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకునేందుకు అనుకూలంగా ఉంటాయని, తమ కళాశాల నుంచి విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం భారీ సంఖ్యలో ఐ.ఐ.టి. కోర్స్ లు చేయడం ద్వారా అధ్యధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని ఉజ్వల భవిష్యత్తుకు దోహద పడుతుందని, 2020 సంవత్సరం నుండి ఇప్పటి వరకు 43 మంది విద్యార్థులు, అధ్యాపకులు ఐ.ఐ.టి. వారు డిజైన్ చేసిన ప్రోగ్రామింగ్, డేటా సైన్స్, వి ఎల్ ఎస్ ఐ డిజైన్, వంటి తదితర డొమైన్ స్కాలర్ కోర్స్ లను పూర్తి చేసి సర్టిఫికెట్ లను పొందడం జరిగిందని. వీరికి కళాశాల యాజమాన్యం 6 వేల రూపాయల ప్రోత్సాహక నగదును అందించి అభినందించడం జరిగిందని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ పేర్కొన్నారు.

ఇటీవల మద్రాస్ ఐ.ఐ.టి. లో జరిగిన స్టార్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమ లో తమ కళాశాల నుండి యెన్.పి.టి.ఈ.ఎల్ లోకల్ చాప్టర్ సమన్వయ కర్త డా॥ఎమ్.వి.పి. చంద్రశేఖర రావు తో పాటూ 70 మంది హాజరై యెన్. టి.పి.ఈ.ఎల్. ప్రతినిధుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను పొందటం సంతోషకరమని కళాశాల ట్రెజరర్ డా॥కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

ఈ కోర్స్ లలో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు ఇంటర్న్ షిప్, ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డా॥కొల్లా శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ డా॥ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్ డా॥ ఎన్.వి. శ్రీనివాస రావు, యెన్.పి.టి.ఈ.ఎల్ లోకల్ చాప్టర్ సమన్వయ కర్త, కళాశాల సి.ఎస్.డి విభాగాధిపతి డా॥ ఎమ్.వి.పి.చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన





**మొదటి పేజీ తరువాయి**

అలాగే ప్రభుత్వం ద్వారా అందించవలసిన శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకుని తమ నైపుణ్యాలలో మెరుగుపరుచుకోవాలని తెలిపారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ బీజేపీ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావులు మాట్లాడుతూ ఎంపిక అయిన యువతీ, యువకులను అభినందించారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే మెరుగైన అవకాశాలు పొందవచ్చని సూచించారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని తెలిపారు. యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ సహకారంతో మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, వంగర హనుమాన్, నరేంద్ర, స్కిల్ డెవలప్మెంట్, ఎంప్లాయిమెంట్ మరియు సీడప్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.





## స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రథమ స్థానం సాధించాలి

**తెనాలి మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలో తెనాలి పురపాలక సంఘం మెరుగైన ర్యాంకు సాధించేందుకు అందరు కృషి చేయాలని మున్సిపల్ శాఖ రీజనల్ డైరెక్టర్ ఎస్ హరికృష్ణ సూచించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో కమీషనర్ అప్పలనాయుడుతో కలిసి శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సెక్రటరీలతో స్వచ్ఛ సర్వేక్షన్ పై సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది స్వచ్ఛ సర్వేక్షన్ లో 27వ ర్యాంకులో ఉన్నామని, ఈఏడాది ప్రథమ ర్యాంకు లక్ష్యంగా అందరూ పనిచేయాలని కోరారు.

తడి చెత్త, పొడి చెత్త సేకరణ వేర్వేరుగా సక్రమంగా జరగాలని సూచించారు. తడి చెత్త ద్వారా వర్మి కంపోస్ట్, ఆర్గానిక్ కంపోస్ట్ వంటివి ఎక్కువ స్థాయిలో తయారు చేయాలని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా నిర్వహించడంతో పాటు ఇంటింటికి చెత్త సేకరణ నూరు శాతం జరిగే విధంగా చూడాలనారు. కమ్యూనిటీ టాయిలెట్లు, పబ్లిక్ టాయిలెట్లు శుభ్రంగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటి గ్రీనరీని అభివృద్ధి చేయాలని సూచించారు. లిక్విడ్ వేస్ట్, లెగసి వేస్ట్ ప్రాసెస్ నూరు శాతం జరిగే విధంగా చూడాలని అన్నారు. బయోగ్యాస్ ప్లాంట్ ను పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఎస్ టి పి ప్లాంట్ పనీ తీరు పెంచాలని సూచించారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే ముందస్తుగా సరిచేసుకొని లక్ష్యాన్ని సాధించాలని ఆయన అన్నారు. సమావేశంలో ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, ఏ ఈ సునీల్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయస్వామి 13వ వార్షికోత్సవం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పరస గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి 13వ వార్షికోత్సవం శుక్రవారం అంగరంగా జరిగింది. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ వేద పండితులు సాయి శర్మచే ఆంజనేయ స్వామికి గణపతి పూజతో ప్రారంభించి భక్తులచే ఆకు పూజ,పంచామృత అభిషేకాలు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొని విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

## ప్రశాంతంగా బార్ కౌన్సిల్ ఎన్నికలు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో ఉన్న బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ ఎన్నిక ప్రశాంతంగా జరిగిందని పోలింగ్ అధికారి సీనియర్ న్యాయవాది జి మార్క్ రావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 23 మంది బార్ కౌన్సిల్ మెంబర్ కు గాను 143 మంది పోటీ పడ్డారని తెలిపారు. ఈ ఎన్నికలలో సత్తెనపల్లి న్యాయవాదులు 171 ఓట్లకుగాను 156 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. 91% పోలింగ్ నమోదయిందన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లు సీనియర్ సివిల్ జడ్జి వి.విజయకుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ సుజన్ కుమార్ ఆధ్వర్యంలో సీల్ వేసి హైకోర్టుకు పంపిస్తున్నామన్నారు. ఈనెల 16న తేదీన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి సహకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగూరి అజయ్ కుమార్ కు, న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారులుగా చిన్నం మణిబాబు షేక్ జానీ ఖాజావలీలు వ్యవహరించారన్నారు.

## నేడు విద్యుత్ కోత



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండలంలో రేపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కరెంటు కోత ఉంటుందని విద్యుత్తు ఇంచార్జ్ ఏఈ రవికుమార్ తెలిపారు. సెక్షన్ పరిధిలో ఉన్న పెదకూరపాడు లింగంగుంట్ల, పొడపాడు, ముసాపురం, పాటిబండ్ల గ్రామాలలో తీగలకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగింపు చర్యలు చేపట్టనున్నారని ఆయన తెలిపారు. విద్యుత్తు అంతరాయాన్ని మండల ప్రజలు ముందస్తుగా గమనించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రి పంపిణీ



**తెనాలి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదరావూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్షలు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రి రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం శుక్రవారం అందించారు. సామగ్రికి అవసరమైన ఫండ్ రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ అందించారు. కార్యక్రమంలో రోటరీ 3150 జోనల్ జాయింట్ సెక్రటరీ గుత్తా వెంకటరత్నం, క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకట్ నారాయణ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి ప్రసాద్, సెక్రటరీ ఎలెక్ట్ మల్లాది అర్జున్, సూర్యనారాయణ, రఫీ స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, సెక్రటరీ గుత్తా వెంకటరత్నం గార్లు మాట్లాడుతూ స్కూలు సెంట్ పర్సెంట్ ఉత్తీర్ణుల అవ్వాలని, జిల్లా ఫస్ట్ వచ్చిన వారికి ట్యాబు, మంచి మార్కులతో పాస్ అయిన వారికి ప్రైజ్ మనీ అందిస్తామని చెప్పారు.

# గజ వాహనంపై మల్లేశ్వరుని దర్శనం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలో వేంచేసిఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు శుక్రవారం రాత్రి మల్లేశ్వరుడు గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పురవీధుల్లో నిర్వహించిన ఊరేగింపులో భక్తులు ఆయా కూడళ్ళలో స్వామివారిని దర్శించుకుని టెంకాయలు, హారతులు సమర్పించారు. గజం ఐశ్వర్య ప్రాప్తికి, రాజయోగ ప్రాప్తికి చిహ్నం. అటువంటి గజ వాహనంపై శ్రీ మల్లేశ్వర స్వామి వారిని దర్శించినంతనే అష్టైశ్వర్యాలకు అనుగ్రహ పాత్రులై గజకేసరి యోగం సంప్రాప్తించి రాజ సమానమైన అర్హతను పొందుటయే గాక ముక్తికి, మోక్షానికి చేరువ అవుతామని భక్తుల నమ్మకం. గజ వాహన ఉత్సవానికి మంగళగిరి పట్టణ శ్రీ పద్మశాలీయ బహుత్ మా సంఘం వారు కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి నామని గోపి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ భోగి కోటేశ్వరరావు, తో పాటు పలువురు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



# రసవత్తరంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

## - ఆర్కే బుల్స్ వేటపాలెం ఫస్ట్

**మాచవరం , మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలం మాచవరం గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వారి 21వ కళ్యాణమస్తు సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు సబ్ జూనియర్ విభాగంలో రసవత్తరంగా పోటీలు కొనసాగుతున్నాయి. గుంటూరు జిల్లా వేటపాలెం కి చెందిన ఆర్కే బుల్స్ ఎడ్ల జత 3062.7 అడుగుల ద్వారానే లాగే మొదటి స్థానం, గుంటూరు జిల్లా పెద్దగాటి పాడు గ్రామానికి చెందిన లక్ష్మయ్య చౌదరి ఎడ్ల జత 3019 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ స్థానం, ప్రకాశం జిల్లా పొట్ల పాడు గ్రామానికి చెందిన గాయత్రి జి యల్ ఆర్ బుల్స్ ఎడ్ల జత 2769 అడుగుల దూరాన్ని లాగి తృతీయ స్థానం, పల్నాడు జిల్లా మాచవరం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన యామిని మోహన శ్రీ ఎడ్ల జత 2756.5 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానం, పల్నాడు జిల్లా ఉ య్యందన గ్రామానికి చెందిన వీరబ్రహ్మం నాయుడు ఎడ్ల జత 2697.5 అడుగుల ద్వారానే లాగి ఐదో స్థానం, ఆర్ఆర్ బుల్స్ రోహన్ బాబు హైదరాబాదు ఎడ్ల జత 2615.7 దూరాన్ని లాగి ఆరో స్థానం, పి వీఎస్ ఆర్ బుల్స్ తాడుట్ల వీరస్వామి ఎడ్ల జత 2000 అడుగుల దూరాన్ని లాగి ఏడో స్థానం కైవసం చేసుకున్నాయి. వరుసగా మొదటి బహుమతి పుసులూరి రామకోట య్య జ్ఞాపకార్థం పుసులూరి రామయ్య మాజీ డి సి చైర్మన్ 50వేలు, 40వేలు, 30వేలు,25వేలు,20వేలు,15వేలు,12వేలు నగదు తో పాటు షీల్డ్ లను అందజేశారు. న్యాయ నిర్ణయతలగా తంగెడ హ స్సాన్, ఎం . సురేష్ హుస్సేన్ పురం నంద్యాల జిల్లా ,వ్యవహరించారు. మాచవరం కాకతీయ యూత్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు విజయవంతంగా ముగిశాయి.



# పిట్స్ లో ముగిసిన రాష్ట్రస్థాయి ఆటల పోటీలు









**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి ఆటల పోటీలు ముగిశాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల లోని డిప్లమా కళాశాలల నుండి 40 టీములు పాల్గొన్నారు. కబడ్డీ ,కోకో ,వాలీబాల్ పోటీల్లో హాజరైన టీమ్లు పాల్గొన్నాయి. వాలీబాల్ పోటీల్లో పురుషుల విభాగంలో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ బహుమతి సాధించగా , విజయవాడ జ్యోతి పాలిటెక్నిక్ కళాశాల ద్వితీయ బహుమతిని సాధించగా, మిక్ ఇంజనీరింగ్ కళాశాల తృతీయ బహుమతిని సాధించారు .కబడ్డీ పోటీలలో పురుషుల వి భాగంలో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ బహుమతి సాధించగా, గుంటూరు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ బహుమతి , మిక్ కళాశాల టీం కి తృతీయ బహుమతి. అందుకున్నారు బాలికల విభాగంలో గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలకు ప్రథమ బహుమతి రాగా ,సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు .వాలీబాల్ పోటీలలో బాలికల విభాగంలో గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ బహుమతి సాధించగా ,ద్వితీయ, తృతీయ బహుమతులను సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాల టీం గెలుచుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిని సాధించిన టీం కి 10,000 వేల, ద్వితీయ బహుమతికి 5,00 0 వేల రూపాయలు ,తృతీయ బహుమతికి 3,000 వేల రూపాయల నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు, ట్రోఫీ లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ వి పద్మారావు ,పాలిసెట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ కన్వీనర్ నల్లపాడు ,గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డి శేఖర్, ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ చందు రామారావు ,సెక్రటరీ చందు విజయలక్ష్మి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం లక్ష్మీనారాయణ ,డిప్లమా ప్రిన్సిపల్ జీవన్ ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీకాంత్ బాబు ,అకాడమిక్ డాక్టర్ బండ్రెడ్డి విజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు సాయిబాబా ,గోపికృష్ణ, వివిధ కళాశాలలకు చెందిన. ఫిజికల్ డైరెక్టర్లు ,అధ్యాపకులు ,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ భారతి ఫార్మసి కళాశాలలో ఔషధాల వినియోగంపై అవగాహన కార్యక్రమం

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పేరిచర్ల జంక్షన్ లోని విశ్వ భారతి ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఔషధాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ అరబిందో కంపెనీలో ప్రముఖ సైంటిస్టుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఏ సునీల్ కుమార్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మానవ జీవితంలో ఔషధాల నియంత్రణ చాలా ప్రాముఖ్యమైనదని వివరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ ఓరుగంటి శకుంతల మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా మారుతున్న సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి బసు అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయమూర్తులు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సబ్ జైలును శుక్రవారం సాయంత్రం మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్ ) వి. విజయ్ కుమార్ రెడ్డి మరియు రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ) జె. సుజన్ కుమార్ లు సబ్ జైలు పరిసరాలు క్షుణంగా పరిశీలించారు.అలాగే అక్కడ ముద్దాయిలకు అందుతున్న ఆహార పదార్థాలను, సరుకులు నాణ్యత ను పరిశీలించారు. ముద్దాయిలు కు చట్టప్రకారం అందాల్సిన వసతులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకొన్నారు. అంతేకాకుండ ముద్దాయిలు సత్ ప్రవర్తన తో భవిష్యత్ జీవితం గడపాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు తో పాటు ప్యానల్ న్యాయవాది బి. ఎల్. లక్ష్మి కోటేశ్వరరావు, సబ్ జైలు సూపర్నెంట్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## గోళ్లపాడులో సామాజిక తనిఖీ గ్రామ సభ



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోళ్ళపాడు గ్రామపంచాయతీ లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ జరిగింది. తనిఖీ అనంతరం శుక్రవారం డిఆర్పి సాగర్ బాబు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించింది. పంచాయతీ కార్యాలయంలో జరిగిని గ్రామసభలో పనుల వివరాలను వారు వెల్లడించారు. గ్రామంలో గత ఏడాది కాలంలో మొత్తం 37 పనులకు గాను వేతనాలు రూ. 31,48,189 లు , మెటీరియల్ కు రూ.9,83,489 లు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సభలో పంచాయతీ కార్యదర్శి, ఎపి ఓ,టి ఏ, ఎఫ్ ఏ, గ్రామస్తులు మేట్స్, వేతనదారులు హాజరయ్యారు.


## ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతులు ఫార్మర్ రిజిస్టర్ లో పేరునమోదు చేసుకోవాలి. ఎ. డి.ఎ శ్రీకృష్ణదేవరాయులు



**మాచవరం,పిడుగురాళ్ల , మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు రైతులకు పొందాలంటే ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్టర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మాచవరం మండల స్పెషల్ ఆఫీసర్, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీకృష్ణదేవరాయులు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని ప్రతి ఒక్క రైతు నీ దగ్గర్లోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు ఫిబ్రవరి 20వ తేదీ కల్లా ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఇలా నమోదు చేసుకోవడం వల్ల రైతులకు సకాలంలో యూరియా మరియు ఇతర ఎరువులు పంపిణీతో పాటు పంట బీమా పీఎం కిసాన్ పథకాలకు ప్రయోజనాలు ఉంటాయన్నారు.రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయులు కోరారు.

## మంగళగిరిలో ప్రశాంతంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు

### ఓటు హక్కు వినియోగించుకున్న 161 మంది న్యాయవాదులు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ కు సంబంధించి ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మంగళగిరి బార్ అసోసియేషన్లో కూడా ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మొత్తం బార్ అసోసియేషన్ లో ఈ ఎన్నికలకు సంబంధించి మొత్తం 172 మందికి గాను 161 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 145 మంది న్యాయవాదులు రాష్ట్రం మొత్తం మీద బరిలో ఉండగా 23 మందిని బార్ కౌన్సిల్ కు ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఒక్కో న్యాయవాది 23 ఓట్లు వేయాల్సి ఉండగా కచ్చితంగా ఐదు ఓట్లు మాత్రం వేస్తేనే బ్యాలెట్ చెల్లుబాటు అవుతుంది. ఐదుకు తగ్గినా, 23 ఓట్లకు పెరిగినా ఆ బ్యాలెట్ ఇన్ వ్యాలిడ్ గా పరిగణిస్తారని ఎన్నికల అధికారి లంకా శివరామ ప్రసాద్ తెలిపారు. కోర్టు ప్రాంగణం న్యాయవాదుల ఓట్ల అభ్యర్థనలతో సందడిగా మారింది. ఉదయం 10 గంటలకు ఎన్నికలు ప్రారంభం కాగా సాయంత్రం ఐదు గంటలకు ముగిశాయి. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లంకా శివరామ ప్రసాద్ మాట్లాడుతూ... లాయర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, సాయంత్రం ఐదు గంటలకల్లా పోలింగ్ ముగిసిందన్నారు. ఎన్నికల సహాయ అధికారులుగా న్యాయవాదులు ఎ. రామ్మోహన్ రెడ్డి, ఎన్. ఎం. వెంకయ్య వ్యవహరించారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి కే రమేష్, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## నుజ్జు నుజ్జైన మృతదేహం

### లారీ ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అమరావతి రోడ్‌లో శివాలయం ఎదురుగా ఉన్న డివైడర్ కటింగ్ వద్ద రోడ్డు దాటుతున్న సుమారు 2530 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని యువకుడిని లాడ్జి సెంటర్ నుండి గోరంట్ల వైపు వెళుతున్న టిప్పర్ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యువకుడు లారీ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద తీవ్రత కారణంగా మృత దేహం గుర్తు పట్టలేని స్థితిలో ఉంది. మృతుడు తెల్లని బనియన్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. అతని కుడి చేతి పైభాగంలో ఓంకారము గుర్తుతో పాటు హిందీలో శుభం అని టాటూ వ్రాయబడి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. భారత్‌పేట సచివాలయం 140వ వార్డు రెవెన్యూ సెక్రటరీ చిలక చిన్నారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్సై సాంబశివరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడి వివరాలు తెలిసిన వారు వెంటనే 8688831445 , 8688831449 నెంబర్ లకు లేదా వెస్ట్ ట్రాఫిక్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## కోటప్పకొండ త్రికోటేశ్వరుని తిరునాళ్ల ఏర్పాట్లు కు రంగం సిద్ధం



### - జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

- 3 వేల పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు : జిల్లా ఎస్పీ బి కృష్ణారావు
- అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి**

తిరునాళ్ల మొత్తం వ్యవధిలో 8 నుంచి 10 లక్షల మంది వరకు రద్దీ ఉండే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 15న తెల్లవారు జామున 1 గంట నుంచే దర్శనాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ తరపున ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. దర్శన టికెట్లు ఇప్పటికే ఆన్లైన్‌లో విడుదలయ్యాయి. రూ.100 శీఘ్ర దర్శనం, రూ.200 ప్రత్యేక దర్శనం, రూ.300 వీఐపీ దర్శనం, రూ.500 అభిషేకం టికెట్లు అందుబాటులో ఉన్నాయి. మహాశివరాత్రి రోజు దేవాలయం వద్ద కూడా రూ.100, రూ.200, రూ.500 టికెట్లు కౌంటర్ల ద్వారా విక్రయించనున్నారు. భక్తుల కోసం 6 లక్షలకు పైగా నీటి బాటిళ్లు, లక్షకు పైగా మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లు, చిన్నారుల కోసం పాలు ఏర్పాటు చేశారు. క్యూ లైన్ల వద్ద షేడ్ నెట్‌లు ఏర్పాటు చేశారు. ప్రతి భక్తుడికి ఎగ్జిట్ పాయింట్ వద్ద ఉచిత లడ్డూ ప్రసాదం అందించనున్నారు. అదనంగా ప్రసాదం కొనుగోలు కోసం 10 కౌంటర్లు ఏర్పాటు చేశారు. వైద్య పరంగా 170 మంది సిబ్బంది, 8 అంబులెన్సులు మూడు రోజులపాటు సేవలందించ నున్నాయి. శానిటేషన్ కోసం 700 మందికి పైగా కార్మికులను షిఫ్ట్ విధానంలో నియమించారు. 3400 ప్రదేశాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి జనరేట ర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచారు. ఫైర్ సేఫ్టీ కోసం పలు ప్రాంతాల్లో ఫైర్ ఇంజిన్లు మోహరించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం మొత్తం 618 బస్సులు సప్లాయ్ చేయగా, అందులో 120 షటిల్ బస్సులు ఘాట్ రోడ్ నుంచి పై దేవాలయం వరకు తిరుగుతా యి. మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద ఉచిత ప్రయాణం కల్పించారు. నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట, ప్రకాశం వైపుల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక మార్గాలు, డైవర్షన్లు అమలు చేస్తున్నారు. సాయంత్రం 4 గంటల తర్వాత ట్రాక్టర్లు, కార్లకు వేరే మార్గాల ద్వారా అనుమతి ఉంటుంది. జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ 2,500 మంది పోలీస్ సిబ్బంది, 9 ప్రత్యేక బలగాలు, 2 ఆర్మ్ రిజర్వ్ ప్లాటూన్లు సహా దాదాపు 3,000 మంది భద్రతా సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. 100కి పైగా సీసీ కెమెరాలు, 30 డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుంది. రెండు పోలీస్ అవుట్‌పోస్టులు ఏర్పాటు చేశారు. అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ 94409 00885 ను ప్రకటించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ప్రశాంత వాతావరణంలో సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రారంభానికి సిద్ధమైన సమృద్ధి కేంద్రం

### - కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి**

వసతులను కలిపి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. భారత్‌నెట్ కనెక్టివిటీ ద్వారా అవసరమైన సేవలను సులభంగా, స్థిరంగా అందించడంతో గ్రామీణ ప్రజలు డిజిటల్ పరివర్తన ప్రయోజనాలను పొందేలా చేయడం లక్ష్యంగా ఉంది. టెలికమ్యూనికేషన్స్ శాఖ సమృద్ధి కేంద్రాల స్థాపన కోసం గ్రామాలను ఎంపిక చేసింది. ఈ కేంద్రాలు సమగ్ర డిజిటల్ సేవల హబ్‌లుగా పనిచేయనున్నాయి.

**సమృద్ధి కేంద్రాల్లో అందించే సేవలు :**

**విద్య, నైపుణ్యాభివృద్ధి :** స్మార్ట్ తరగతి గదులు, ఆర్ వి/వి ఆర్ ఆధారిత బోధన, ప్రభుత్వ పథకాలతో అనుసంధానించిన డిజిటల్ నైపుణ్య శిక్షణ.

**వ్యవసాయం :** ఆధారిత మట్టి పరీక్షలు, డ్రోన్ సేవలు, స్మార్ట్ సాగు నీటి వ్యవస్థలు.

**ఆరోగ్యం :** టెలి కన్సల్టేషన్లు, హెల్త్ ఏటీఎంలు, అత్యవసర వైద్య సేవలు.

**ఈ-గవర్నెన్స్ :** పౌర సేవలు, పత్రాల సేవలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం సహాయక సేవలు.

**ఈ-కామర్స్ :** స్థానిక వ్యాపారులకు ఒండీసీ, డిజిటల్ మార్కెట్ ప్లేస్‌లతో అనుసంధానం.

**ఆర్థిక సమగ్రత :** డిజిటల్ బ్యాంకింగ్ , డిజిటల్ చెల్లింపులు.

**కనెక్టివిటీ మౌలిక వసతులు :** భారత్‌నెట్ ఏఫ్ టి టి హెచ్ బలోపేతంతో గ్రామ స్థాయి నెట్‌వర్క్ మరియు పబ్లిక్ వైఫై హాట్‌స్పాట్లు.



జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా శుక్రవారం సమృద్ధి కేంద్రాన్ని సందర్శించారు. కేంద్ర స్థాపన, నిర్వహణ విధానంపై సంబంధిత అధికారులు వివరించారు.

మీడియాతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్యం, వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి, ఈ-కామర్స్ వంటి పౌర సేవలను ఒకే కేంద్రంలో అందిస్తూ ఇది పునరావృతం చేయదగిన, విస్తరించదగిన నమూనాగా నిలుస్తుందన్నారు. గ్రామీణ ప్రజలకు అవకాశాలు కల్పిస్తూ డిజిటల్ ఇండియా లక్ష్యాలను గ్రామ స్థాయిలో సాకారం చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ వి. జ్యోతి బాసు, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, తహసీల్దార్ శర్మ పాల్గొన్నారు.

## విద్యార్థులతో మాట్లాడి... మధ్యాహ్నం భోజనం కలసి చేసిన కలెక్టర్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండల కేంద్రంలో సూర్య దేవర నరసయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా పదవ తరగతి గదిలోకి ప్రవేశించారు. ఈ నెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న పరీక్షలకు సన్నద్ధను గురించి విద్యార్థులకు అడిగారు. అంతా సిద్ధంగా ఉన్నామని ఉత్సాహంగా సమాధానం చెప్పారు. పరీక్షలు అంటే ఎవరికీ భయం లేదా ? అని అడిగారు. భయం లేదు... పరీక్షలు రాయుటకు సిద్ధంగా ఉన్నామని మరోసారి స్పందిస్తూ చెప్పారు. భవిష్యత్తు లక్ష్యాలు నిర్దేశించుకున్నారా ? ఎవరు ఏమి కావాలని అనుకుంటున్నారు ? అని ప్రశ్నించారు. కొంత మంది ఐ.ఏ.ఎస్, కొంత మంది డాక్టర్లు, టీచర్లు అంటూ సమాధానం ఇచ్చారు. జీవితానికి మొదటి సోపానం పదవ తరగతి అని జిల్లా కలెక్టర్ అన్నారు. “అందరూ బాగా చదువుతున్నారు. అందరూ ఉత్తీర్ణత సాధిస్తారు. రాష్ట్రంలో మనమే టాప్ రాంక్ లో నిలవాలి“ అంటూ ప్రేరేపించారు. పరీక్షలను ప్రశాంతంగా రాయాలని, ఎట్టి ఒత్తిడికి గురి కావద్దని అన్నారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు బహుమతిగా ఇవ్వండి అంటూ పిలుపునిచ్చారు. అదే ప్రాంగణంలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలను తనిఖీ చేసి పరీక్షల సంసిద్ధత, ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు.



అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పంపిణీ చేస్తున్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి తిన్నారు. నాణ్యత, రుచిని కలెక్టర్ పరిశీలించారు. రోజువారి నాణ్యత, రుచి, శుభ్రతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందరూ రోజు మధ్యాహ్న భోజనం తింటున్నారా ? లేదా అని అడిగారు. అందరూ తింటున్నారని, భోజనం సంతృప్తికరంగా ఉందని విద్యార్థులు తెలిపారు.

### ప్రాథమిక పాఠశాల సందర్శన...

చేబ్రోలులోనే ఉన్న ప్రాథమిక పాఠశాలను కూడా తనిఖీ చేశారు. నాలుగు, ఐదు తరగతులు చదువుతున్న పిల్లల్లో అభ్యసన స్థాయిలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల చుట్టుప్రక్కల పరిశుభ్రత మెరుగుపరచాలని సూచించారు. అంతకముందు నారా కోడూరు గ్రామంలో మైక్రో ఇరిగేషన్ క్రింద నిర్వహిస్తున్న షెడ్ ను, యూనిట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, తహసిల్దార్ శర్మ, స్థానికులు మయిలా రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై ప్రజలందరికీ అవగాహన పెరగాలి

## గుంటూరు జిజిహెచ్ రిటైర్డ్ సూపరింటెండెంట్ -డాక్టర్ డి.ఎస్. రాజు నాయుడు






**మంగళగిరి, మేజర్ న్యూస్:** క్యాన్సర్ పై ప్రజలందరికీ అవగాహన పెరగాలని గుంటూరు జి జి హెచ్ రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.ఎస్. రాజు నాయుడు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరి పట్టణంలో గల విజెపి అండ్ డి ఎల్ పి డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు వివి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ ముందుగా గుర్తించే పద్ధతులు నివారణ మార్గాలు కు సంబంధించిన బుక్ లెట్ ను ఆవిష్కరించారు. డాక్టర్ రాజు నాయుడు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ... క్యాన్సర్ భయంకరమైన వ్యాధి అని అన్నారు. సరియైన సమయంలో గుర్తిస్తే నివారించవచ్చునని ఆయన అన్నారు. ప్రతి వంద మందిలో 9 మందికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఏ వయసులోనైనా రావచ్చని, ఎక్కువగా 40 సంవత్సరాలు దాటిన వారికి వచ్చే అవకాశం ఉందని అన్నారు. మహిళలకు రెండు రకాల క్యాన్సర్లు వస్తాయని అన్నారు. పురుషులకు పొగాకు, మద్యం ఎక్కువగా సేవించే వారికి వస్తుందని అన్నారు. హెచ్ పి వి వ్యాక్సిన్ త్వరలో అందరికీ అందుబాటులోకి వస్తుందని అన్నారు. వ్యాక్సిన్ ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లు కలిగి ఉండాలని అన్నారు. లైఫ్ స్టైల్ సక్రమంగా క్రమశిక్షణగా అలవాటు చేసుకుంటే క్యాన్సర్లను నివారించవచ్చునని అన్నారు. ప్రజల జీవనశైలి క్యాన్సర్ పెరగడానికి ప్రధాన కారణమని అన్నారు. మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని, ప్రతిరోజు వ్యాయామం చేయాలని కోరారు. ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణయ్య మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అవగాహన సాధారణ ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విపరీతంగా తిన్నవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని అన్నారు. యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధక్షులు డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ నోరు శుభ్రంగా లేకపోతే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని అన్నారు. ప్రముఖ వైద్యురాలు పి గిరిజ మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రతి ఒక్కరూ వేసుకోవాలని కోరారు. క్యాన్సర్ వలన సంవత్సరానికి భారతదేశంలో 70 వేల మంది చనిపోతున్నారని అన్నారు. అదేవిధంగా 1,70,000 మంది క్యాన్సర్ వ్యాధికి గురవుతున్నారని అన్నారు. రక్తహీనతకు గురికాకుండా ఉండాలని కోరారు. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ప్రముఖ పిల్లల వైద్య రాలు వి శ్రీదేవి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలిని ఆచరించగలిగితే క్యాన్సర్లు వచ్చే అవకాశాన్ని చాలా వరకు తగ్గించవచ్చునని అన్నారు. అందుబాటులో ఉన్న స్క్రీనింగ్ పరీక్షలను పద్ధతి ప్రకారం చేయించుకుంటే అనేక రకాల క్యాన్సర్లను ముందుగానే గుర్తించవచ్చునని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర కార్యదర్శి టి కామేశ్వరరావు, ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి రీజియన్ కార్యదర్శి ఏ జయరాజ్, నాయకులు జి సుందర రామిరెడ్డి, డి నాగమణి, జై బాలరాజు పాల్గొన్నారు. అవగాహన ర్యాలీ

క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ విజెపి అండ్ డి ఎల్ బి డిగ్రీ కళాశాల నుండి గౌతమ్ బుద్ధ రోడ్డుపై కొత్త బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో ఆయా కళాశాల విద్యార్థిని, విద్యార్థులతోపాటు డాక్టర్ డి.ఎస్ రాజు నాయుడు, డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్, డాక్టర్ ఎం వి రమణయ్య, డాక్టర్ పి గిరిజ, డాక్టర్ వి శ్రీదేవి, ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర కార్యదర్శి టీ కామేశ్వరరావు, ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు ఎస్ బాలకృష్ణ, వివి ప్రసాద్, డి నాగమణి, జి సుందర్ రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు జెవి రాఘవులు, ఎం రవి, ఏం బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# చేబ్రోలు డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

– సిబ్బంది గైర్హాజరుపై అసంతృప్తి

– కళాశాల పరిసరాలు పరిశుభ్రతపై ప్రశ్నించిన కలెక్టర్



గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్: చేబ్రోలు డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలు పరిశుభ్రత అధ్వానంగా ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధ్యాపకుల హాజరు పట్టిక పరిశీలించిన కలెక్టర్ పలువురు గైర్హాజరు పట్ల ప్రశ్నించారు. మూమెంట్ రిజిస్టర్ సైతం పరిశీలించి అందులో ఎటువంటి అనుమతులు నమోదు చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గైర్హాజరు అయిన అధ్యాపకులకు షో కాజ్ నోటీస్ లు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు కొద్ది మంది మాత్రమే హాజరు ఉండటాన్ని గమనించి విద్యార్థుల హాజరును ప్రశ్నించగా వడ్లమూడి (క్వారీ) లో గల బాలకోటేశ్వర స్వామి ఆలయంలో జాతీయ సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు తీసుకువెళ్ళడం జరిగిందని అందుబాటులో ఉన్న అధ్యాపకులు తెలియజేయగా అచ్చట నుండి వస్తున్నామని అక్కడ ఎవరు కనిపించలేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.



కళాశాల నిర్వహణ పూర్తి స్థాయిలో మార్పు జరగాలని ఆదేశించారు. విద్యా వ్యవస్థ నిర్వహణ పక్కాగా ఉండాలని, విద్యార్థులకు ఆదర్శప్రాయంగా ఉండాలని ఆదేశించారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే క్రమం ఇది కాదన్నారు. కళాశాల గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అచ్చటి పరిస్థితులు చదువుటకు ఏమాత్రం అనువుగా ఆహ్లాదంగా లేకపోవడాన్ని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థ బాగుంటే సమాజం బాగుంటుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు వద్దని, మంచి మార్గనిర్దేశం చేయాలని, మంచి విద్యా బుద్ధులు నేర్పాలని ఆదేశించారు. దీర్ఘ అనుభవం గల అధ్యాపకులు కళాశాల నిర్వహణ, విద్యార్థుల్ని తీర్చిదిద్దడంలో విఫలం కారాదని అన్నారు. పరిస్తితుల్లో తక్షణం మార్పు రావాలని ఆదేశించారు. ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమం ఎక్కడో చేపట్టుటకు ముందు కళాశాల పరిసరాలలో చేపట్టాలని హితవు పలికారు. కళాశాల వాతావరణం పనిచేయుటకు అనువుగా మలచాలని స్పష్టం చేశారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్ బోధన, క్రమశిక్షణ, ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాల మార్గనిర్దేశనంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శర్మ, స్థానికులు మయిలా రాజు తదితరులు పాల్గొన్నారు.

## షుమారు రూ.72.27 కోట్లు ఆస్తి పన్ను బకాయిలు

**– 57 ప్రభుత్వ కార్యాలయాల నుండి పన్ను వసూళ్ల చర్యలు వేగవంతం**

**– అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్నుబకాయిలు చెల్లించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల అధికారులతో పన్ను చెల్లింపుపై వసూళ్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 57 రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు 255 అసెస్మెంట్ల ద్వారా షుమారు రూ.72.27 కోట్లు ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని తెలిపారు. బకాయిల చెల్లింపుల సమన్వయం కోసం జిఎంసి డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులను డిపార్ట్మెంట్ల వారీగా కేటాయించామన్నారు. ఆయా సంస్థలకు ఇప్పటికే డిమాండ్ నోటీసులు ఇచ్చామని, అందులో ఏమైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అవసరమైన వాటిని రీ అసెస్ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ




**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని వీవర్స్ కాలనీ ఎంటిఎంసీ హైస్కూల్లో జాతీయ అంధత్వం మరియు దృష్టిలోపం నియంత్రణ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఇందిరా నగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో అర్హులైన విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. గత ఏడాది నవంబర్లో హైస్కూల్లో 825 మంది విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించగా, 75 మంది విద్యార్థులకు కంటిచూపు మందగించినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ ఇబ్రహీం, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు హాజరయ్యారు. డైరెక్టర్స్ విన్నకోట, ఇబ్రహీం చేతుల మీదగా విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొస్తూ పాఠశాలలు, విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం విద్యా సంస్థలలో విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించి కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శుభశ్రీ, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ నితీష్, పారా మెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ శివరామకృష్ణ, హెచ్ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులో ముందుండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

– జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష



**చేబ్రోలు మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలంలోని ఎంపీపీ ఎస్ ఏబి నారా కోడూరు పాఠశాలను చేబ్రోలు మండల విద్యాశాఖ అధికారి సుబ్బారావు తో కలిసి గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో ని అందరి విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. ప్రతి విద్యార్థి తమ తరగతికి తగ్గట్టు సామర్థ్యాలు కలిగి ఉండాలని అన్నారు అనంతరం ఎంపీపీ ఎస్ ఉర్దూ నదీమ్ పేట, చేబ్రోలులో గల ఉర్దూ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల చూచిరాత పుస్తకాలు,పుస్తకాలను పరిశీలించి ప్రతి విద్యార్థిని చదివించారు ఉర్దూ భాషకు ఉజ్వల భవిష్యత్తు ఉందని కాబట్టి ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా ఉర్దూ భాష నేర్చుకోవచ్చని అన్నారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యానికి పలు సూచనలు చేశారు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం సంబంధించి నాణ్యతలలో రాజీ పడవద్దని అన్నారు. ప్రభుత్వం మంచి బియ్యం సరఫరా చేస్తున్నందువలన పాఠశాలలోని నూరు శాతం విద్యార్థులు భోజనం చేస్తున్నారని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు అనంతరం చేబ్రోలు లోని అన్నపూర్ణ సత్రంలో గల ఎంపీపీ ఎస్ పాఠశాలను తనిఖీచేసి పాఠశాలలో అమలవుతున్న జి ఏఫ్ ఎల్ ఎన్ ను పరిశీలించి విద్యాశాఖ ఉన్నతాధికారు లు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారము జి ఎఫ్ ఎల్ ఎన్ పూర్తి చేయాలని అన్నారు పాఠశాలలోని ప్రతి విద్యార్థి స్కై సామర్థ్యాలు కలిగి ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు చేబ్రోలు మండలంలోని విద్యాశాఖకు చెందిన అన్ని ప్రోగ్రామ్స్ సక్రమంగా అమలు పరచడంతో పాటు అన్ని పాఠశాలలు సమయపాలన పాటిస్తూ హాజరు అమలు పరచడం పట్ల మండల విద్యాశాఖ అధికారి సుబ్బారావును అభినందించారు.

## వినియోగదారుల హక్కులు పరిరక్షణ జరగాలి

### - జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** వినియోగదారుల హక్కులు పరిరక్షణ జరగాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. వినియోగదారుల రక్షణ చట్టం, 2019 ప్రకారం వినియోగదారుల హక్కుల పరిరక్షణకు జిల్లా వినియోగదారుల రక్షణ మండలి కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీ సభ్యులు సూచించిన అంశాల పట్ల సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నగరంలో నీళ్ల ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని కోరారు. ప్రైవేటు ఆసుపత్రులలో వివిధ రకాల పరీక్షలు, స్కానింగ్ కు నిర్దేశిత ధరల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆహార తనిఖీ విభాగం హోటళ్ళ పై నిఘా పెశీచి కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. గ్యాస్ డెలివరీ బాయ్ ఎల్పీజీ వినియోగదారుల వద్ద నుండి అధికముగా వసూలు చేయుచున్న వారిని గుర్తించి అటువంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పాఠశాలల వద్ద రంగుల ఐస్ క్రీములు, హానికరమైన ఆహార పదార్ధములను కట్టడి చేయాలని సూచించారు. నగరంలో ప్లాస్టిక్ తయారీ కేంద్రములను గుర్తించి, వాటిని తనిఖీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, సి.పి.డి.సి.ఎల్ కార్యనిర్వహక ఇంజనీర్ రమేష్ , ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి




**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకారం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రరావు కోరారు. శనివారం అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఐటీసీ, స్థానిక దాతలు బిక్కి విజయలక్ష్మి, తలకోల రాజశేఖరరెడ్డి ల దాతృత్వం తో నిర్మించిన హాండ్ వాష్ సింకులు, టాయిలెట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామచంద్ర రావు ఉపదేశించారు. సమాజ హితమే లక్ష్యంగా సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని, అందులో భాగంగా స్థానిక దాతల సహకారంతో పాఠశాలలో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని ఐటిసి కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ యాక్టివిటీ రీజినల్ మేనేజర్ లక్ష్మీనారాయణ తెలిపారు. విద్యార్థుల కోసం పాఠశాలల్లో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకొని ఐటీసీ వారు చేపడుతున్న అభివృద్ధి పనులకు మా వంతు సహకారం అందిస్తామని కమిటీ కార్యదర్శి కుర్రి సాంబి రెడ్డి తెలిపారు. ఐటీసీ వంటి కార్పొరేట్ సంస్థలు సేవా దృక్పథంతో ముందుకు వచ్చి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలనే సంకల్పం ఎంతో ఉదాత్తమైనదని విశ్రాంత వ్యాయామ అధ్యాపకుడు సంజీవరెడ్డి ప్రశంసించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజియం ఈమని దుర్గాప్రసాద్ , ఐటీసీ సి ఎస్ ర్ గుంటూరు జిల్లా మేనేజరు నారాయణ రావు, శైలజ, ఉపాధ్యాయులు శాంతి ప్రియ, శివ పార్వతి, రిటైర్డ్ లెక్చరర్ వీర గంగాధర రెడ్డి, కమిటీ ప్రెసిడెంట్ లేళ్ల పెద అప్పిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కుర్రి పుల్లారెడ్డి, దాతలు బిక్కి విజయలక్ష్మి, తలకోల రాజశేఖరరెడ్డి, ఈదా వెంకటేశ్వర రెడ్డి, విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలుగులో తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి



**తెనాలి, మేజర్ న్యూస్:** తెనాలిలో న్యాయమూర్తి శుక్రవారం తెలుగులో తీర్పు చెప్పారు. తెనాలి రెండో అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) పి రాజశేఖర్ సివిలు దావాకు సంబంధించిన తీర్పును తెలుగులో వెలువరించారు. ప్రామిసరీ నోట్లకు సంబంధించిన కేసులో తీర్పును వెల్లడించారు. ప్రజలందరికి తీర్పు అర్ధమయ్యేలా తెలుగులో చెప్పినట్టు న్యాయమూర్తి తెలిపారు. మాతృభాషపై ఆయనకు ఉన్న మక్కువ, అందరికీ తీర్పు అర్థం కావాలన్న ఆకాంక్షతో తెలుగులో తీర్పు వెలువరించారు.

## బాలకోటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఏర్పాట్లు తనిఖీ చేసిన కలెక్టర్



**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** మహా శివరాత్రి సందర్భంగా చేబ్రోలు మండలం వడ్లమూడి (క్వారీ) లో గల బాలకోటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శుక్రవారం తనిఖీ చేశారు. మహా శివరాత్రి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేయనున్న బాలకోటేశ్వర స్వామి ఆలయంలో సాధారణ క్యూ లైన్ లు, శీఘ్ర దర్శనం, వి.ఐ.పి క్యూ లైన్ లు, వాహన పార్కింగ్, ప్రసాదాలు తయారీ, పంపిణీ, వైద్య శిబిరాల ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శించుకోవాలని అన్నారు. దేవదాయ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖలను సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా సిద్దం చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం శివరాత్రికి వచ్చిన భక్తుల సంఖ్యకి రెండింతల అంచనాతో అవసరమైన అన్ని ఏర్పాట్లు, పకడ్బందీగా చేయాలన్నారు. భక్తుల భద్రత, రక్షణే ప్రాధాన్యతగా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీస్ శాఖ సూచన మేరకు భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూ లైన్లు, భారీకేడ్లు, సీసీ కెమెరాలు, ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లలో నీడ కోసం ఏర్పాటు చేయాలని, అధిక సంఖ్యలో భక్తులు వచ్చినపుడు ప్రణాళికాబద్ధంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనానికి ఏర్పాటు చేయాలని సూచించారు. సురక్షితమైన తాగునీటి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రసాదాలను పరీక్షించిన తరువాత మాత్రమే భక్తులకు పంపిణీ చేయాలని సూచించారు. సూచిక బోర్డులతో పాటు, నిరంతరం భక్తులకు సూచనలు అందించేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను , సీసీటీవీ కెమెరాలు మానిటరింగ్ కు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్, అగ్నిమాపక శాఖ మార్గదర్శకాల ప్రకారం అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని, సంబందిత శాఖల అధికారులతో తనిఖీలు చేయించి సర్టిపై చేయించాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు సిబ్బందిని సిద్ధం చేయాలని, భక్తుల రద్దీకి అనుగుణంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎటువంటి తోపులాటలు, తొక్కిసలాటలు, భక్తులను భయభ్రాంతులు చేసే సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి.వి. రమణ మూర్తి, డి.ఎస్పీ బి.జనార్ధన రావు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, తహసిల్దార్ శర్మ, దేవాలయ కార్యనిర్వహణ అధికారి నరసింహా రావు, స్థానిక నాయకులు మయిలా రాజు తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్ యులో ఘనంగా జాతీయ రేడియో దినోత్సవ వేడుకలు





**తాడేపల్లి,మేజర్ న్యూస్:** వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని కెఎల్ రేడియో బృందం శుక్రవారం జాతీయ రేడియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ డిసిపి ఎస్.కె.షెరీనా బేగం, రెడ్ ఎఫ్ ఎం ఆర్జె.స్వీటి, రేడియో మిర్చి ఆర్జె లక్కీ లు ముఖ్య అతిథులుగా హాజరయి విద్యార్దులనుద్దేశించి ప్రసంగించారు. ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ డిసిపి ఎస్.కె.షెరీనా బేగం, రేడియో అనేది సమాజానికి సమాచారాన్ని, విద్యను, వినోదాన్ని అందించే శక్తివంతమైన మాధ్యమమని తెలిపారు. డిజిటల్ యుగంలో కూడా రేడియో తన ప్రత్యేకతను నిలబెట్టుకుని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమాచార ప్రసారానికి రేడియో ఇప్పటికీ ముఖ్య వనరుగా నిలుస్తోందని పేర్కొన్నారు. అదేవిదంగా రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా పాటించాలని కోరారు. ముఖ్యంగా విద్యార్ది దశ నుండే రోడ్డు భద్రత పైన అవగాహన కలిగి ఉండడం అవసరమన్నారు. అయితే కెఎల్ యూనివర్శిటీ విద్యార్దులు స్వతహాగా పోలీసు విభాగానికి టెక్నాలజీ విషయంలో సహకరిస్తామని కెఎల్ రేడియో బృంద సభ్యులు ముందుకు రావడం తమకు ఎంతో సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఆమె కెఎల్ రేడియో బృంద సభ్యులైన విద్యార్థులను అభినందించారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ను వాడాలని విద్యార్దులకు సూచించారు. అనంతరం భద్రత అందరి భాధ్యత అనే పోస్టర్ ను, సురభి 2026 పోస్టర్ ను డిసిపి షెరీనా భేగం, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కెఎల్ రేడియో నూతన వెబ్ సైట్ ను ఆవిష్కరణ చేశారు. రెడ్ ఎఫ్ ఎం ఆర్జె.స్వీటి, రేడియో మిర్చి ఆర్జె.లక్కీ లు పలు కార్యక్రమాలు నిర్వహించి విద్యార్దులను అలరించారు. కళాశాల దశ ప్రతీ ఒక్కరికీ అత్యంత కీలకమని చెప్పారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఉపకులపతి మాట్లాడుతూ, రేడియో విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు. భవిష్యత్తులో కమ్యూనిటీ రేడియో కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ విద్యార్దులు పోలీసు వారికి టెక్నాలజీ విషయంలో ఉపయోగపడడమంటే సమాజానికి వారు సేవ చేయడమేనని అన్నారు. తమ విద్యార్దులు ఆవిదంగా సమాజ సేవ కోసం ముందుకు రావడం తమకు ఎంతగానో గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తమ విద్యార్దులను అభినందించారు. కార్యక్రమాన్ని వైకె అనే ఓ ప్రయివేటు టివి చానల్ ప్రత్యక్ష ప్రసారాన్ని చేసిన చానల్ యాజమాన్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ కమ్యూనిటీ రేడియో కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రసారాలను నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన సామాజిక అవగాహన కార్యక్రమాలు, పాటలు, చర్చలు శ్రోతలను ఆకట్టుకున్నాయి. రేడియో రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారది వర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ప్రో విసి లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, కె.రాజశేఖర రావు, విద్యార్ది సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్, కెఎల్ రేడియో ప్రొఫెసర్ ఇంచార్జి డాక్టర్ శివకుమార్, ప్రతినిధి పవన్ సాయి శ్రీనివాస్, అచ్యుత్ రామ్, మనితెజ్, మరియు కెఎల్ రేడియో సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ బాలత్రిపురసుందరీదేవీ అలంకారములో శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల 2వ రోజు శుక్రవారము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరిదేవిగా భక్తులు దర్శించుకున్నారు. ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మొదలై శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అమ్మవారికి కుంకుమ పూజలు సాయంత్రం గం.5.00 నుండి నిత్యోపాశన, గ్రామబలిహారణ, పంచహారతులు సాయంత్రం 6.00 లకు శ్రీ స్వామి వారిని ప్రత్యేకముగా పూలతో అలంకరించిన నరనంది వాహనముపై గ్రామోత్సవమును మేళతాళములతో పెదకాకాని పుర వీధులలో అత్యంత వైభవోపేతముగా జరిగింది.మహాశివరాత్రి పర్వదినమున తెల్లవారుజామున 3 గం. నుండి దర్శనమునకు అనుమతి దేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశములు ప్రకారము మహాశివరాత్రి పర్వదినము ఆధివారం తెల్లవారుజామున 2-30 గంటలకు అర్చక స్వాములచే శ్రీ మూలవిరాట్ స్వామి వారి ప్రత్యేక అభిషేకము జరిపి అనంతరం గం.3.00 నుండి భక్తులకు దర్శనమునకు అనుమతించుట జరుగునని మరియు భక్తులకు మూలవిరాట్ స్వామి వారి అభిషేకములు పూర్తిగా నిలుపుదల చేసినట్లు, శ్రీ స్వామివారి మూలవిరాట్ దర్శనము, అభిషేక మండపము నందు నిర్వహించు రూ.100/-లు అభిషేకములు, రాహు-కేతు పూజలు మినహా అన్నీ అర్జిత సేవలు నిలుపుదల చేసినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినమున శ్రీ స్వామి వారి దర్శనార్ధము విచ్చేయు వృద్దులు, వికలాంగులు, చంటిపిల్లల తల్లులకు దేవస్థానము వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్తలము (యాగంటి అపార్ట్‌మెంట్) వద్ద నుండి ఆలయము వరకు ఉచితముగా వాహన సర్వీసును దేవస్థానము వారు ఏర్పాటు చేసినట్లు మరియు చంటి పిల్లలకు తల్లి పాలు ఇచుటకు ఆలయ ప్రాకార మండపములో ప్రత్యేక వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణ కవచాలంకృత భ్రమరాంబ అలంకారములో భక్తులను అనుగ్రహిస్తారు. శివరాత్రి పర్వదినమున రాత్రి 11.00 లకు లింగోద్భవకాలమున స్వామి వారికి ఏకాదశ ద్రవ్యములతో రుద్రాభిషేకము జరుగనని మరియు 12.00 లకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2.00 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణము అత్యంత వైభోపేతముగా జరుగునని ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత శ్రీ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గారిచే కళ్యాణ వ్యాఖానము చేయబడునని తెలిపినారు.

బ్రహ్మోత్సవముల 3వ రోజు శనివారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గాదేవి అలంకారముగా దర్శనమిస్తారని, కావున భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకొనవలసినదిగా ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, ధర్మకర్తలమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# పరీక్షల సజావుగా నిర్వహణకు అన్ని చర్యలు

## జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా



**గుంటూరు , కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేబ్రోలు డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని, కళాశాల పరిసరాలు పరిశుభ్రత అధ్వానంగా ఉండటం , అధ్యాపకుల హాజరు పట్టిక పరిశీలించి పలువురు గైర్హాజరయినట్లు గమనించడమైనదన్నారు. గైర్హాజరయిన అధ్యాపకులకు షో కాజ్ నోటీస్ లు జారీ చేయాలన్నారు. విద్యార్థులు కొద్ది మంది మాత్రమే హాజరు ఉండటాన్ని గమనించి విద్యార్థుల హాజరును ప్రశ్నించడం జరిగిందన్నారు. కళాశాల నిర్వహణ పూర్తి స్థాయిలో మార్పు జరగాలని , విద్యా వ్యవస్థ నిర్వహణ పక్కాగా ఉండాలని కళాశాల అధ్యాపకులకు సూచించడం జరిగిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభం అవుతాయని , పదవ తరగతి పరీక్షలు 9.30 నుండి మొదలు అవుతాయన్నారు. విద్యార్దులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరేలా మరియు పరీక్ష అనంతరం విద్యార్దులు బస్ స్టేషన్లకు చేరేలా ఆర్ టీ సీ అదనపు బస్సులు నడపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసీ వేయించాలని , పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. ప్రశ్నా పత్రాలు కేంద్రాలకు తరలించేటప్పుడు , పరీక్ష అనంతరం జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ లకు తరలించేటప్పుడు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ , సిట్టింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేసుకోవాలని , పరీక్షా హాల్ లోకి ప్రిన్సిపల్ , చీఫ్ సూపరింటెండెంట్లు మినహా ఎవరు సెల్ ఫోన్ లు తీసుకువెళ్లరాదని ఆదేశించారు. పరీక్షల అనంతరం పేపర్ మూల్యాంకన కేంద్రాలలో నిరంతరం విద్యుత్ , త్రాగునీరు , టాయిలెట్స్ తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టేలా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలపై ప్రజల సంతృప్తి స్థాయిపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల సంతృప్తి స్థాయి మరింత మెరుగుపడేలా జిల్లా కలెక్టర్లు చర్యలు చేపట్టాలన్నారు. హౌసింగ్, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, కాలుష్య నియంత్రణ తదితర అంశాలపై సమీక్షించి సూచనలు అందజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఎం ఎస్ కే ఖాజావలి , జిల్లా విద్యా శాఖ అధికారి డా. షేక్ సలీం బాషా , జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి జె.పద్మ, ప్రాంతీయ రవాణా అధికారి కె. శ్రీహరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమరావతి లో హజ్ హౌస్ నిర్మించండి

- 5 ఎకరాల స్థలంతోపాటు నిధులు కేటాయించండి
- అటోనగర్ లో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు సహకరించండి
- సీఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే నసీర్
- సానుకూలంగా స్పందించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు

**గుంటూరు మేజర్ న్యూస్:** రాజధాని అమరావతి ప్రాంతంలో హజ్ హౌస్ నిర్మాణంతోపాటు ఇస్లామిక్ అకడమిక్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ విన్నవించారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల అనంతరం సీఎం నారా చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే నసీర్ కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ మరింత ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. అనంతరం రాష్ట్రంలో ముస్లింల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని వీటి పట్ల ముస్లిం మైనారిటీలు సంతోషంగా ఉన్నారని వివరించారు. అమరావతి రాజధాని ప్రాంతంలో హజ్ హౌస్ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కేటాయిస్తూ నిధులు విడుదల చేస్తే ముస్లిం సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. గన్నవరం నుంచి హజ్ యాత్రికులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సౌదీలో పరిస్థితులపై హజ్ యాత్రికులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని విన్నవించారు. దీంతోపాటు గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఆటోనగర్లో అన్న క్యాంటీన్ ఏర్పాటు విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఆటోనగర్లో కార్మికులు అధిక సంఖ్యలో ఉంటారని, వివిధ ప్రాంతాల నుంచి పనులపై ఇక్కడకు ప్రజలు వస్తుంటారని తెలిపారు. ఈ దృష్ట్యా అన్న క్యాంటీన్ ఏర్పాటు అత్యవసరమని వివరించారు. ఇప్పటికే తూర్పు నియోజకవర్గంలో రోడ్లు, డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి పనులకు వందల కోట్ల నిధులు విడుదల చేస్తున్నారని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. తన వినతి మేరకు సీఎం నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు.



# ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**-ఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గం ఎన్నికల అధికారి సిహెచ్.శ్రీనివాస్**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం,స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గానికి మార్చి 1వ తేదీన జరగనున్న ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ ని శుక్రవారం ప్రకటించామని, నోటిఫికేషన్ కాపీలను యన్.టి.ఆర్ స్టేడియంలో, స్విమ్మింగ్ పూల్, జియంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేశామని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ, ఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గ ఎన్నికల నిర్వహణ అధికారి సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్, ఎన్నికల అధికారి మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ ఎన్నికలలో 8 మంది సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని వారిలో 1 వైస్ ప్రెసిడెంట్, 1 సెక్రటరీ, 1 జాయింట్ సెక్రటరీ, 1 ట్రెజరర్ మరియు నలుగురు (2 పురుషులు+2 స్త్రీలు) ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎన్నికకు ఎలక్షన్ నిర్వహించుట జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు ఈ నెల 12న అర్హులైన ఓటర్ల జాబితాని స్టేడియంలో ఏర్పాటు చేస్తామని, శుక్రవారం ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకు ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. ఈ నెల 17న ఉదయం 9 గంటలకు ఎన్నికలలో నిలబడిన అభ్యర్థుల జాబితా ఎన్టీఆర్ స్టేడియంలో ప్రదర్శించబడుతుందన్నారు. 19వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుందని, అనంతరం వ్యాలిడ్ అయిన నామినేషన్లను ఎన్టీఆర్ స్టేడియంలో పబ్లిష్ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 20న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం, తుది అభ్యర్థుల లిస్టు పబ్లిష్ చేస్తామన్నారు. అనంతరం మార్చి1న ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహించి, 2 గంటల తర్వాత లెక్కింపు, ఫలితాలను వెల్లడించుట జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీలో 2,160 మంది సభ్యులు ఉన్నారని, పాలకవర్గ ఎన్నికలలో పోటీ చేయాలనుకున్నఅభ్యర్థులు ఎన్టీఆర్ స్టేడియంలో శాశ్వత సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. ఎన్నికలను పారదర్శకంగా బ్యాలెట్ పేపర్ ఉపయోగించి సీక్రెట్ ఓటింగ్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.



## మాక్సిల్లో ఫేషియల్ సర్జరీ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది

**- డా వై. సాయి మేఘన**

**పొన్నూరు మేజర్ న్యూస్ :** ముఖంలో కనిపించే ఎలాంటి లోపాలనైనా సరిచేసి, అందం మరియు ఆత్మవిశ్వాసాన్ని మాక్సిల్లో ఫేషియల్ సర్జరీ పెంపొందిస్తుందని డా వై. సాయి మేఘన అన్నారు. అంతర్జాతీయ ఓరల్ మరియు మాక్సిల్లో ఫేషియల్ సర్జరీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిఐటి విశ్వవిద్యాలయం ఎస్.ఎస్.ఎస్ విద్యార్థులు "ప్రతి ముఖం విలువైనది" అంటూ ఏర్పాటు చేసిన సదస్సుకు డాక్టర్ సాయి మేఘన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయి మేఘన మాట్లాడుతూ ప్రతిభకు ముఖారవిందం తోడైతే విజయం సులువుగా అందుతుందని, ముఖంలోని లోపాలను సరిచేసి ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి మాక్సిల్లో ఫేషియల్ దోహదపడుతుందని అన్నారు. ప్రమాదాల వలన ముఖంలో కనిపించిన మార్పులు, గాయాలకు కుంగిపోవలసిన అవసరం లేదు అని తెలిపారు. చాలామంది ఫేషియల్ సర్జరీలపై అవగాహన లేక మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఓరల్ మరియు మాక్సిల్లో షేషియల్ సర్జరీ ద్వారా ఆరోగ్యం మాత్రమే కాకుండా విశ్వసం, పనితీరు మరియు గుర్తింపును కూడా పెంపొందించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిఐటి రిజిస్ట్రార్ డా వై. మల్లికార్జున రెడ్డి, ఎస్.ఎస్.ఎస్ అధికారులు డా భక్తసింగ్, వి.రమ్య, విద్యార్థులు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బాల కోటేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాలు



**చేబ్రోలు మేజర్ న్యూస్:** మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా తొలిరోజు శుక్రవారం భక్తులు స్వామివారిని దర్శించారు. ఎడ్ల బండ్లు, వాహనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేశారు. భజన బృందం ఆలయ ప్రాంగణంలో స్వామివారి గీతాలాపన చేయగా మహిళలు పొంగలి నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు

**- ఓటు హక్కు వినియోగించుకున్న వకీల్ సాబ్ బత్తుల బాబురావు**



**మాచర్ల మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 13 న రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు దాదాపు ఏడున్నరేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత, సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. రాష్ట్ర బార్ కౌన్సిల్లోని 23 స్థానాల కోసం ఈ ఎన్నికలు జరిగాయి. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా 109 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 35,000 మందికి పైగా న్యాయవాదులు ఓటర్లుగా తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణంలో మాచర్ల బార్ అసియేషన్ న్యాయవాదులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ప్రక్రియ లో భాగంగా జనసేన నేత వకీల్ సాబ్ ( బత్తుల బాబురావు )తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమం మాచర్ల బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల అధ్యక్షులు, కార్యదర్శి, ఎన్నికల అధికారులు,ఇతర న్యాయవాదుల సమక్షంలో ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగినట్లు తెలియజేశారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబ్ అవుతున్న బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని మొర్జంపాడు సమీపంలో గల భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా శాశ్వత ధర్మకర్త మండాది హరినాథ్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా దేవాలయాన్ని ప్రత్యేక రంగులతో విద్యుత్ కాంతులతో సుందరంగా అలంకరించామని శివరాత్రి పర్వదినాన వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్పించకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు అలాగే దాతల సహాయంతో మహా అన్నదాన కార్యక్రమం ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామన్నారు అలాగే ఈ దేవస్థానానికి మహాశివరాత్రి తెల్లవాళ్లు జాగారం చేసే భక్తులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు అలాగే మాచవరం ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు మహాశివరాత్రి సందర్భంగా బుగ్గ మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకోవాలని ఆలయ ధర్మకర్తల కోరారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116